ప్రజాశక్తి
శుక్రవారం 21 నవంబర్ 2025
5



అంతర్వేది తీరంలో సాగర కవచ్



గస్తీ నిర్వహించిన పోలీసులు

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

తూర్పుతీరంలో భద్రతాచర్యల్లో భాగంగా మెరైన్, సివిల్, కోస్ట్ గార్డ్ పోలీసులు సంయుక్తంగా 'సాగర కవచ్" నిర్వహించారు. సముద్రతీరం భద్రతలో భాగంగా పోలీసు యంత్రా ంగం అప్రమత్తంగా ఉండేందుకు మాక్ డ్రిల్‌ను పోలిన ఆపరేషన్ 'సాగర కవాచ్" పేరుతో నెలల పరిధిలో తరచుగా జరుగుతుంది. దీనిలో భాగంగా అంతర్వేది మెరైన్ సిఐ నవీన్ నరసిం హ, రాజోలు సిఐ టివి.నరేష్ కుమార్‌తో పాటు పలువురు ఎస్ఐలు, పోలీసు సిబ్బంది అంతర్వేది తీరం వెంబడి గస్తీ నిర్వహించారు. ముఖ్యంగా అంతర్వేది పల్లిపాలెం వద్ద చేపల బోట్లను తనిఖీలు నిర్వహించారు.

సాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి

కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్



సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

రానున్న రబీ సీజన్లో సాగునీటి పర్యవేక్షణకు, సాగు నీరు సమయానికి సరఫరా చేయడానికి సంబంధించి గత రబీ సీజన్లో నీటి ఎద్దడి సమస్యలను ఎదుర్కొన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అన్నారు. రబీలో సాగునీటి పంపిణీ విధానాలు అమలు చేయాలని ఆయన బోర్డు సభ్యులకు విన్నవించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు కోనసీమ జిల్లాలో 2025- 26 రబీ సాగునీటి సీజన్లో సరఫరాకు సంబంధించి ఇరిగేషన్ సలహా బోర్డు సమావేశం కలెక్టర్ అధ్య క్షతన ప్రజా ప్రతినిధులు, నీటి సంఘాల సభ్యుల సమక్షంలో నిర్వ హించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ రానున్న రబీ సీజన్లో జిల్లా వ్యాప్తంగా తూర్పు మధ్య పశ్చిమ డెల్టాలకు సంబం ధించి 8,96,507 ఎకరాలలో సాగుకు గాను 93.22 టిఎంసిల నీటి లభ్యత అవసరమన్నారు. ఈ స్థాయిలో నీటి సరఫరా కి సంబంధించి కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు గోదావరి నదిలో ప్రవాహం ద్వారా 9 టిఎంసిలు, సీలేరు నుండి 44 టిఎంసిలు, పోల వరం ప్రాజెక్టు నీటి నిలువ నుండి 20 టిఎంసిలు, సీలేరు బైపాస్ అనుమతితో 20 టిఎంసిలు వెరసి 93 టిఎంసిలు సేకరించినట్లు తెలిపారు. ఫసలీ 1435 అభివృద్ధి, సాగునీటి సరఫరా విధానాలు, నీటి పంపిణీ సమయం, ప్రాధాన్యతలను సభ్యుల అనుమతితో సమీక్షించారు. జిల్లాలో కాలువలు క్లోజర్ సమయంలో చేపట్టాల్సిన పనుల కార్యాచరణను సిద్ధం చేసి సకాలంలో చేపట్టాలన్నారు. రబీ సీజన్లో నీటి ఎద్దడి సమస్యలు ఉత్పన్నమయ్యే చిట్టచివరి ఆయకట్టుకు ప్రాధాన్యత నివ్వాలని ఆదేశించారు. వారాబంది విధానాన్ని కాలువ చివరి ఆయకట్టు నుంచి పై స్థాయి వరకు అమలు చేయాలని సూచించారు. ప్రజా ప్రతిని ధులు సూచించిన విధంగా కాలువలో జంగిల్ క్లియ రెన్స్ పూడికతీత పనులకు, షట్టర్ గేట్లు మర మ్మతు పనులకు ప్రాముఖ్య తనివ్వాలన్నారు రూ.53 కోట్లతో ప్రతిపాదించిన 400 పనులను సకాలంలో చేపట్టి పూర్తి చేయాలన్నారు. లస్కర్లు నియమాకం జల వనరుల శాఖ ఇంజనీర్లతో సాగునీటి పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తూ ఎక్కడ నీటి ఎద్దడి సమస్యలు ఉత్పన్నం కాకుండా పటి ష్టమైన చర్యలు తీసుకో వాలన్నారు. 2026 ఏప్రిల్ 15 తేదీ వరకు రబీ సీజన్ కు సాగునీటి సరఫరా ఉంటుందని జూన్ 1 నుంచి ఖరీఫ్ సీజన్ ప్రారంభమవు తుందన్నారు. రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ గోదావరి సీలేరు డెడ్ స్టోరేజ్ వాటర్ స్థాయిలను మరల పునః పరిశీలించాలని కోరారు లేని పక్షంలో సాగు నీటి ఎద్దడి సమస్యలు పునరావతం అవుతాయని సూచించారు. ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖర్ ప్రసంగిస్తూ క్లోజర్ పనులు నిర్దేశిత కాల వ్యవధిలో చేపడుతూ ఆ యొక్క పనుల ఉపయోగాలు చిట్ట చివరి రైతు వరకు చేరేలా కషి చేయాలన్నారు. హడావిడిగా పనులు చేయటం వల్ల ఆశించిన ప్రయోజనాలు దక్కవని సూచించారు. ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ కోనసీమ జిల్లా ఆటు పోట్లు సంబం ధించిన ప్రాంతమని పంటలు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత బోర్డు సభ్యు లందరిపై ఉందన్నారు. ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ ప్రసంగిస్తూ జలవనుల శాఖ ఉన్న వనరులను సమర్థవం తంగా వినియోగం లోనికి తెస్తే రైతాంగానికి మేలు చే కూరుతుందన్నారు. ఖరీఫ్ పంటలు మునిగిపోకుండా రబీ సీజన్ పంటలు ఎండి పోకుండా ఉండేందుకు డెల్టా ఆధునికీకరణ పనులు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సూచించారు. తూర్పు డెల్టా ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులు సునీల్ కుమార్ ప్రసంగిస్తూ శిథి లావస్థకు చేరిన 9 లాకులను ఆధునికీకరించాలని, లస్కర్లు సిబ్బంది క్వార్టర్లలో కనీస వసతులు కల్పించాలన్నారు. ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ ప్రసంగిస్తూ లస్కర్ల వేతనాలు పెంచడంతోపాటు నెల నెల అందించాలని కోరారు. సెంట్రల్ డెల్టా అధ్యక్షుడు గుబ్బల శ్రీనివాస్ మాట్లా డుతూ క్రాస్ బండ్లు వేసేందుకు నిధులు కేటా యించాలని వారా బందీ విధానం పక్కాగా నిర్వ హించాలని కోరారు. అలాగే గోదావరి బ్యారేజీ నుంచి రైతులకు తగిన మోతాదు లో సాగునీటి అందుబాటు కు చర్యలు తీసుకోవాలని కోరారు ప్రత్యేకంగా తక్కువ నీటి ప్రాంతాలలో నీటి సరఫరా పెంచేందుకు ఆధునిక నీరు పంపిణీ పద్ధతులు, క్రాస్ బండ్ల ద్వారా నీరు అందించడం మొదలైన చర్యలను ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ విధానాలు రబీ 2025-26 పంట సీజన్ కోసం సాగునీటి సరఫరా నియంత్రణకు అనుగుణం ఉండాలని బోర్డు సభ్యులు తీర్మానించారు ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ప్రసంగిస్తూ రబీ సీజన్లో సాగునీటి నిల్వలు, నీటి వసతులను సమగ్రంగా పర్యవేక్షిస్తూ సాగునీటి పంపిణీ ఆయకట్టు అంతటికీ సమగ్రంగా అందించాలన్నారు. గోదావరి బ్యారేజీ నుంచి సరైన నీటి విడుదలతో రబీ పంటల నీటి అవసరాలు నెరవేర్చాలన్నారు. అదే విధంగా మురుగ కాలువలలో క్రాస్ బండ్లు వేసి తగిన మోతాదులో నీటిని సరఫరా చేయడం, ఆధునిక ఇరిగేషన్ పద్ధతులను ఉపయోగించి నీటి సద్వినియోగంచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెసి నిశాంతి, డిఆర్ఒ కె.మాధవి, జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు, జలవనుల శాఖ పర్యవేక్షక ఇంజినీర్ కె.గోపినాథ్, నీటి వినియోగదారుల సంఘాల ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేరాల నివారణకు ప్రత్యేక చర్యలు



మాట్లాడుతున్న ఏలూరు రేంజ్ ఐజి జివిజి.అశోక్ కుమార్

ప్రజాశక్తి - రామచంద్రపురం

నేరాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని ఏలూరు రేంజ్ ఐజి జివిజి.అశోక్ కుమార్ తెలిపారు. ద్రాక్షారామం పోలీస్‌స్టేషన్ పరిశీలన నిమిత్తం గురువారం ఇక్కడ వచ్చిన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ద్రాక్షారామం పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు సక్రమంగా నిర్వర్తిస్తు న్నారని అన్నారు. చిన్న పిల్లలపై జరుగుతున్న నేరాలపై ప్రత్యేక దష్టి సారించామన్నారు. కార్తీక మాసం నెల రోజులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఏ విధమైన సంఘటన చోటు చేసుకోకుండా ఇక్కడ పోలీసులు విధులు నిర్వహించారన్నారు. రామచం ద్రపురం నియోజకవర్గ పరిసర ప్రాంతాల్లో ఇటీవల జరిగిన సంఘటనపై ప్రత్యేక దృష్టి సాధించామన్నారు చిన్న పిల్లలపై జరుగుతున్న అత్యాచారాలపై సత్వర విచారణ నిర్వహించి నిందితులకు శిక్షలు పడే విధంగా చర్యలు చేపట్టామన్నారు. దీంతోపాటుగా ప్రతి పాఠశాలలోనూ చిన్నారులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని, దీనికోసం అన్ని జిల్లాలు ఎస్‌పిలకు ఆదేశాలు ఇచ్చామ న్నారు. అదేవిధంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా టీచర్లకు అవగాహనా సదస్సులు ఏర్పాటు చేసి సమస్య వచ్చిన వెంటనే పోలీసులు దృష్టికి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన తెలియజేశారు. దీనిపై ఒఎన్‌జిసి ఇచ్చిన ఒక ప్రత్యేక వాహనంపై మహిళా చట్టాల, పోక్సో యాక్ట్ మీద విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. మహిళలకు ప్రత్యేక మహిళా పోలీసులను ఏర్పాటు చేయటం, మహిళా పోలీస్ స్టేషన్‌లో మరింత అధికారాలు భద్రత కోసం ఆలోచి స్తున్నామని దీనిపై ఉన్నతాధికారులకు తెలియజేశా మని ఆయన వివరించారు. గంజాయి, మాదకద్రవ్యాల వినియోగంపైనా, పాత నేరస్తు లపైనా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. వీటిని అతిక్రమించినవారిపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామ న్నారు. శాంతిభద్రతల విషయం లో పోలీసులు అంత రాజీ లేకుండా పని చేస్తున్నారని ఆయన తెలిపారు. ఆయన వెంట డాక్టర్ బిఆర్.అ కోనసీమ జిల్లా ఎస్‌పి రాహుల్ మీనా, రామ చంద్రపురం డిఎస్‌పి రఘువీర్, రామచంద్రపురం సిఐ వెంకట్ నారాయణ, ద్రాక్షా రామం ఎస్ఐ ఎం.లక్ష్మణ్, రామచంద్రపురం ఎస్ఐ, నాగేశ్వరరావు, కె.గంగవరం ఎస్ఐ జానీబాషా తదితరులు ఉన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వ ప్రాధాన్యత



రైతులకు డ్రోన్లు అందజేస్తున్న ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ

ప్రజాశక్తి - అయినవిల్లి

రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ అన్నారు. నేదునూరు సొసైటీ నందు రైతులకు పశువుల దాణాను, సబ్సిడీపై అందిస్తున్న అగ్రికల్చర్ డ్రోన్లను లబ్ధిదారులకు గురువారం ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఈ పశువుల దాణాను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాణ్యమైన పశువుల దాణా సొసైటీల ద్వారా రైతులకు విక్రయిస్తారని అన్నారు. రైతులకు సాగు చేసు కునేందుకు అగ్రికల్చర్ డ్రోన్లను పంపిణీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ చిట్టూరి శ్రీని వాసరావు, సొసైటీ ఛైర్మన్ వర్రె శ్రీనివాసరావు, నేదునూరు సర్పంచ్ గుమ్మడి ప్రసాద్, సొసైటీ సిఇఒ లక్ష్మణరావు, మండల వ్యవసాయ అధికారి వై.శోభ, ఎంపిటిసి సభ్యులు ఇందుగుల వెంకటరామయ్య, కల్లేపల్లి సుబ్బరాజు, సొసైటీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

24న సమగ్ర శిక్షా ఉద్యోగుల పోరాట దీక్ష

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

ఎపి సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ఫెడరేషన జెఎసి పిలుపు మేరకు ఈ నెల 24న కలెక్టర్ కార్యాలయం ఎదుట పోరాట దీక్ష చేస్తామని సఖినేటిపల్లి మండల కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం తెలిపింది. గురువారం మండల సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ఎంఇఒ డి.కిషోర్ కుమార్, ఎం.వేంకటేశ్వరరావులకు వినతిపత్రం అందజేశారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కరించాలని ఎంతో కాలంగా ఆందోళన చేస్తున్నామన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. దశల వారీ ఆందోళనలో భాగంగా 24న కలెక్టర్ కార్యాలయాల ఎదుట పోరాట దీక్ష చేపడు తున్నామని చెప్పారు. డిసెంబర్ 10న ఛలో విజయవాడ నందు పోరాట సభ నిర్వహిస్తు న్నామని వివరాలు తెలియజేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగులు బి.శ్రీనివాస్, సంధ్య దేవి, వినయ మాధురి, లక్ష్మీ భాయ్, రత్న రాజు వినతిపత్రం అందించిన వారిలో ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు



మాట్లాడుతున్న ఎంఎల్‌సి సూర్యనారాయణ రావు

22న జెడ్‌పి పాఠశాల ఉత్సవాల నిర్వహణ

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 22న శనివారం ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఎంఎల్‌సి కుడుపూడి సూర్య నారాయణరావు తెలిపారు. గురువారం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి దాదాపు 1000 మంది పూర్వ విద్యార్థులు దేశ విదేశాల నుంచి విచ్చేస్తు న్నారని అన్నారు. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు శనివారం మధ్యాహ్నం విచ్చేస్తున్నారని ఆయన అన్నారు. 22న ఉదయం నుంచి పూర్వపు విద్యార్థుల సమ్మే ళనం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంఎల్ఎలు, ముఖ్య ప్రముఖులు తదితరులు హాజరైవుతారని కుడుపూడి సూర్యనారాయణరావు అన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మట్టపర్తి నాగేంద్ర, కుడుపూడి త్రినాథ్, బచ్చు ప్రభా కరరావు, షకీలా, ముంగర ప్రసాద్, గుత్తుల సుబ్రహ్మణ్యం, గొవ్వాల నాగరాజు, కుడుపూడి వెంకట శ్రీనివాస్, ఎల్ఐసి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

అప్రజాస్వామిక విధానాలతో కూటమి పాలన



రాష్ట్రస్థాయి పదవులు పొందిన వైసిపి నేతలకు సత్కారం

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్రజాస్వామిక విధానాలతో పాలన చేస్తున్న కూటమి సర్కారుకు గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సమాయత్తమవుతున్నారని ఎంపిపి కుసుమ వనజకుమారి, రాజోలు, మలికిపురం జడ్‌పిటిసి సభ్యులు మట్ట శైలజ, బల్ల ప్రసన్నకుమారి పేర్కొన్నారు. ఈదరాడలో వైసిపి మండల శాఖ అధ్యక్షులు బొలిశెట్టి భగవాన్ అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో ఇటీవల నూతనంగా నియమితులైన వైసిపి రాష్ట్ర కార్యదర్శి కటకంసెట్టి ఆదిత్య, పార్టీ రాష్ట్ర ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి నల్లి డేవిడ్ రాజులకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి అభినందన తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రయివేటీకరణ ద్వారా కూటమి సర్కారు పేదలకు వైద్య విద్య దూరం చేస్తోందని ఎంపిటిసి సభ్యులు, జెడ్‌పిటిసి సభ్యులు అన్నారు. దీనిపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వ్యక్త మవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉచ్చుల విష్ణు, కూనపరెడ్డి రాంబాబు తదితరపార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి చేయాలి : ఎంఎల్ఎ



నియామక పత్రాలు అందజేస్తున్న ఎంఎల్ఎ సుబ్బరాజు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

అంగన్‌వాడి కార్యకర్తలు చిన్నారులలో మానసిక ఎదుగుదలతో పాటు, విద్యా అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు సూచించారు. ముమ్మిడివరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో తొమ్మిది మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్ వాడీ కేంద్రాలుగా అప్ గ్రేడ్ అయ్యాయ. ఆయా కేంద్రాల్లో సిబ్బందికి గురువారం క్యాంప్ కార్యాలయం నందు జరిగిన ఒక కార్యక్రమంలో ఎంఎల్ఎ సుబ్బరాజు చేతులు మీదుగా సిబ్బందికి నియామకపు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. నియోజకవర్గ పరిధిలో అప్‌గ్రేడ్ అయిన తొమ్మిది కేంద్రాలలోని సిబ్బందికి నియామక ఉత్తర్వులను ఎంఎల్ఎ అందజేశారు. ఈ కార్యక్ర మంలో సిడిపిఒ ఎం.నిహారిక, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవ సభ జయప్రదానికి పిలుపు



కరపత్రం ఆవిష్కరిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి - అమలాపురం


భారత రాజ్యాంగ దినోత్సవం ఈ నెల 26వ తేదీన సందర్భంగా అమలాపురం కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్ కమ్యూనిటీహాల్ నందు నిర్వహించే సభను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక గడియార స్తంభం సెంటర్ వద్ద గురువారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 26న అమలాపురంలో జరిగే సభకు వక్తలుగా ప్రొఫెసర్ అంజయ్య (రిటైర్డ్) నాగార్జున విశ్వవిద్యాలయం, విఎస్.కృష్ణ, మానవ హక్కుల వేదిక, డాక్టర్ చల్లా రవికుమార్, జెవివి.రాష్ట్ర నాయకులు, సిస్టర్ మంజుల దేవరపల్లి, నేషనల్ దళిత క్రిస్టియన్ వాచ్, కెఎంఎ.సుభాన్(మేలుకో ఆంధ్రప్రదేశ్) తదితరులు హాజరవుతున్నారన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పడిన రాజ్యాంగ పరిషత్ సభ్యుల, ప్రధానంగా అంబేద్కర్ ఆలోచనల్లోనూ క్రియాశీలంగా ఉండటంతో 'ప్రతి మనిషికీ ఒకే విలువ' అన్న భావన ఆధారంగా మన రాజ్యాంగంలో ప్రజాస్వామ్య విలువలు, హక్కులు, సాంఘిక న్యాయం, సమత వంటి విలువలను పొందుపరిచారన్నారు. అప్పటి జనసంఘ్ నుంచి హిందూత్వ ప్రాతిపదికన మతరాజ్యంగా ఏర్పడాలనే డిమాండ్ వచ్చినప్పటికీ అప్పటికే సమాజంలో బలంగా ఉన్న సమానత్వ ఆకాంక్ష వలన ఒక సంక్షేమరాజ్యంగా, ఆధునిక ప్రజాస్వామ్య రాజ్యంగా ఎదగాలని మనం నిర్ణయించుకొన్నామన్నారు. దానికి తగినట్లుగానే ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలతో మన రాజ్యాంగాన్ని అంబేద్కర్ పొందుపరిచారన్నారు. దానికి తగినట్లుగానే మన చట్టాలు, పరిపాలనా విధానాల రూపకల్పన జరగాలని కోరుకొన్నామన్నారు. నేడు మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి భారత రాజ్యాంగ మౌలిక సూత్రాలను రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి మనువాద రాజ్యాంగాన్ని అమలు చేయాలని చేస్తోందన్నారు. దీనికి వ్యతిరేకంగా మొత్తం ప్రజానీకం నిలబడి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడంలో భాగస్వాములు కావాలన్నారు. ఆ దిశగా అడుగులు వేయడం కోసం జరుగుతున్నటువంటి భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జరిగే సభను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ తులసిరావు, మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుమర్తి రవి, ఆర్‌పిఐ పార్టీ రాష్ట్ర నాయకులు సుధీర్, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు కొండ దుర్గారావు, ఆర్‌సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సతీష్, ముత్తాబత్తుల రమణ తదితరులు పాల్గొన్నారు.

22న ఉపాధి భవన్‌లో జాబ్ మేళా


ప్రజాశ క్తి - రామచంద్రపురం

స్థానిక ఉపాధి ఉపాధి భవన్‌లో ఈ నెల 22న జాబ్ మేళా నిర్వహిస్తామని జరుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ జాబ్ మేళాలో జస్ట్ డయల్ కంపెనీలో బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్, బిపిఒ పోస్టులకు 18 నుంచి 30 సంవత్సరాలు కల్గిన ఏదైనా డిగ్రీ విద్యార్హత కలిగిన మహిళ/ పురుష అభ్యర్థులకు రూ.2.4 లక్షల జీతంతోకాకినాడ, రాజమండ్రి, వైజాగ్, హైదరాబాద్ నగరాలలో పని చేయవచ్చన్నారు. లాక్సోన్స్ బేబీ వరల్డ్ కంపెనీ లో స్టోర్ ఇంచార్జి, సేల్స్ ప్రమోటర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, సేల్స్ మేనేజర్, సేల్స్ ఇంచార్జి, బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్స్, బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్స్ పోస్టులకు 18 నుంచి 28 సంవత్సరాలు కల్గిన 10, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఎంబిఎ విద్యార్హతలు ఉన్న మహిళ/ పురుష అభ్యర్థులకు రూ.10వేల నుంచి రూ.25వేల వరకు జీతంతో మండపేట, రావులపాలెం, కాకినాడ, రాజమండ్రి, తుని, పెద్దాపురం, ఏలేశ్వరంలో పని చేయవచ్చన్నారు. ఈ ఎంపికలకు సంబంధించి ఇంటర్వ్యూలు జరుగుతాయని ఆసక్తిగల అభ్యర్థులు వినియోగించు కోవాలని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంకుమార్ విజ్ఞప్తి చేశారు. వివరాలకు సెల్ నెంబర్ 9515481671లో సంప్రదించాలని వారు తెలియజేశారు.

కార్టూ'నిజం'



ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



మామిడికుదురు గ్రంథాలయంలో బహుమతులు అందిస్తున్న సుబ్రహ్మణ్యం



ముమ్మిడివరంలో గ్రంథాలయంలో కుర్చీల అందజేత

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక శాఖా గ్రంథాలయంలో వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు విళ్ళ వీరాస్వామి నాయుడు చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. అలాగే అన్నపూర్ణ ఫైనాన్స్ అధినేత గుడిమెట్ల సుబ్బారెడ్డిగ్రంథాలయానికి 10 కుర్చీలు అందజేయడాన్ని అభినందించారు. కార్యక్రమంలో జిల్లా శాఖ గ్రంథాలయ నిర్వాహకుడు శీలం నాగరాజు, జాగు రాంబాబు, శీలం వెంకటరమణ, జాగు సత్తిబాబు, డ్రాయింగ్ టీచర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొ న్నారు. **రామచంద్రపురం:** పట్టణంలోని రత్నం పేట హైస్కూల్ ఆవరణలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ లైబ్రేరియన్ జివి వివిఎన్.త్రినాథ్అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం, మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న గ్రంథాలయ భవనాన్ని వచ్చే ఏడా దిలోగా పూర్తిచేసి విని యోగంలో తెచ్చేందుకు, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు సహకరిస్తానన్నారు. రత్నంపేట హైస్కూల్ హెచ్ఎం పద్మావతి విద్యార్థుల కోసం డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని కోరగా మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్లి డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, ఎఎంసి ఛైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, ఎస్‌కెపిపి ట్రస్ట్ ఛైర్మన్ సలాది నాయుడు ప్రసంగించారు. వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్లు, మెమెం టోలు ప్రదానం చేశారు.కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవల్లి శివ, ఉపాధ్యక్షులు చందమా మ వాసు, వార్డు కౌన్సిలర్ తోట అమ్మాజీ, కంచుమర్తి బాబురావు తదితరులు పాల్గొన్నారు. ద్రాక్షారామం శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఎంవి.సూరిబాబు అధ్యక్షతన వారోత్సవంలో ముగింపు సభ జరిగింది. గ్రంథాలయంలో నిర్వహించిన పోటీలలో విజేతలకు అతిథులచే బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో జడ్‌పి హైస్కూల్ ఉపాధ్యాయులు ఎ.శ్రీనివాస్, విజ్ఞాన భారతి కరస్పాండెంట్ ఎం.శివాజీ , ఎండి హుస్సేన్, బి.శివరావు తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** గ్రంథాలయాధికారిణి దానేటి శివకుమారి ఆధ్వర్యంలో జరిగిన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభలో గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్, ఎంపీడీవో హెచ్ బానూజిరావు, తహశీల్దార్ జి శ్రీనివాస్, మాజీ ఎంపిపి నెక్కంటి శ్రీరామ్ జీ తదితదరులు పాల్గొన్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెమొంటోలు, అందజేశారు. అలాగే గ్రంథాలయ స్థాపన నుంచి రెగ్యులర్ పాఠకులుగా ఉన్న గ్రామ మాజీ సర్పంచ్ మేకా ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. **మామిడికుదురు:** స్థానిక శాఖా గ్రంథాలయములో నిర్వాహకుడు ఎకెవి.సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన వారోత్సవాల ముగింపు సభలో సమగ్ర శిక్ష జిల్లా సిఎంఒ బివి.సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా పాల్గొని వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఇఒ ఎం.వెంకన్నబాబు, యుటిఎఫ్ జిల్లా నాయకులు సిహెచ్.కేశవరావు, హైస్కూల్ హెచ్ఎం బి.చిరంజీవి, జనవిజ్ఞాన వేదిక నాయకులు సూరుమేను శ్రీనివాసరావు, ఈదరాడ బి డి సి యెరుబండి కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.**ఆత్రేయపురం:** పేరవరం శాఖ గ్రంథాలయంలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రిన్సిపల్ వారోత్సవాల ముగింగి కార్యక్రమాలో పాల్గొన్నారు. ఆత్రేయపురం శాఖ గ్రంథాలయం వారోత్సవాల ముగింపు సభలో ముఖ్య అతిథులుగా వాడపల్లి శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకట్ రాజు, మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ బికెఎస్- ఎస్.వెంకట రామన్, ఎంఇఒ పివి.ప్రసాద్ రావు, ఆత్రేయపురం ప్రాథమిక సహకార సంఘం ప్రెసిడెంట్ ముదునూరి రామభద్ర రాజు, వేణుగోపాల స్వామి దేవస్థానం చైర్మన్ వి. ప్రసాద్‌రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పేరవరం ఆత్రేయపురం ఏక గ్రంథాలయాల నిర్వాహకులు శెట్టిపల్లి శ్రీదేవి నిర్మల, తమ్మ నమశ్శివాయ పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి సలాది నాగేశ్వరరావు అధ్యక్షతన వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ డి.కృష్ణ, ఉపాధ్యాయులు సిహెచ్‌విఎస్.ప్రసాద్, చిక్కం సాంబశివ, సలాది పుల్లారావు తదితరులు పాల్గొన్నారు. భీమనపల్లి శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి నిమ్మకాయల శేషు కుమార్ అధ్యక్షతన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు.

నేరాలు ఘోరాలు

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో రిటైర్డ్ ఎంఇఒ రూ. 35 లక్షలు కాజేసిన వైనం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

సైబర్ నేరగాళ్ల వలలో పడి రిటైర్డ్ ఎంఇఒ సుమారు రూ. 35 లక్షలు పోగొట్టుకున్న ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. గురువారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..నగర పంచాయతీ పరిధిలోని కొండాలమ్మ చింత ప్రాంతానికి చెందిన రిటైర్డ్ ఎంఇఒకు నవంబర్ 8న అపరిచిత వ్యక్తి వీడియో కాల్ చేశారన్నారు. మీ ఆధార్ ద్వారా రూ.3 కోట్ల అక్రమ లావాదేవీలు జరిగాయని, దీనిపై కేసు నమోదైందని హెచ్చరించారన్నారు. ఈ కేసు మాఫీకి రూ.70 లక్షలు ఇవ్వాలని ఆగంతకులు వాట్సాప్ కాల్‌లో బెదిరించారన్నారు. దీంతో భయపడిన రిటైర్డ్ ఎంఇఒ విడతల వారీగా బంధన్ బ్యాంక్ మహారాష్ట్ర శాఖకు రూ.15 లక్షలు, చెన్నై తిరువాయుర్ శాఖకు రూ.9.8 లక్షలు చొప్పున రెండుసార్లు వెరసి రూ.34.60 లక్షలు ఆగంతకులకు ముట్టజెప్పారన్నారు. అనంతరం మోసపోయానని గ్రహించి బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా ఈ మేరకు ఎస్ఐ డి.జ్వాలాసాగర్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చోరీ కేసులో నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక టెలికం కాలనీలో ఈ నెలన ఉపాధ్యాయుడు పెంకే సింహాచలం ఇంటిలో రూ.6 లక్షలు నగదు చోరీ చేసిన నిందితుని అరెస్టు చేసినట్టు డిఎస్‌పి శ్రీహరి రాజు తెలిపారు. గురువారం డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 19న రాత్రి పెద్దాపురం-సామర్లకోట రహదారిలో ఉన్న అయోధ్య ఆలయ గ్రౌండ్ లే అవుట్ వద్ద ఎర్రంశెట్టి చరణ్ విగ్నేష్‌ను అరెస్టు చేసి రూ.3,60,000 నగదు, ఒక సెల్ ఫోన్, హోండా యాక్టివా బైక్ రికవరీ చేశామన్నారు. తన కుమార్తె పెళ్లి కోసం ఇంటిలో ఉంచిన రూ.6 లక్షలు చోరీకి గురైనట్లు ఉపాధ్యాయుడు సింహాచలం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. ఈ సమావేశంలో సిఐ విజయ శంకర్ పాల్గొన్నారు.

పేకాడుతున్న ఐదుగురు అరెస్ట్

ప్రజాశక్తి - జగ్గంపేట

కిర్లంపూడి మండలం వేలంక గ్రామ శివారులో పేకాట శిబిరంపై పోలీసులు గురువారం దాడి చేసిన ఐదుగురిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.9,600 నగదు స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేసినట్టు సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు.

పుంగనూరు ఆవు దూడ అపహరణ

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్లలో మేలు జాతి పుంగనూరు ఆవు దూడ బుధవారం అర్ధరాత్రి అపహరణకు గురైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని పినపళ్ళకు చెందిన ఎంపిటిసి సభ్యులు పెద్దిరెడ్డి పట్టాభి రామన్నకి చొప్పెల్లలో ప్రత్యేక కార్యాలయం ఉంది. అక్కడే వివిధ రకాల పశు సంతతిని పెంచుతున్నారు. మకాంలో పుట్టిన పుంగనూరు జాతి దూడ పుట్టింది. ఆ దూడను ఇటీవల కొందరు బేరగాళ్లు సుమారు రూ.2.50 లక్షలకు అడిగిన ఆయన అమ్మడానికి నిరాకరించారు. ఈ నేపథ్యంలో గుర్తు తెలియని దుండగులు కార్యాలయ సిసి కెమెరా వైర్లను కట్ చేసి బుధవారం అర్ధరాత్రి అపహరించుకు పోయారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

ఎయిడ్స్ బాధితులతో సమావేశం

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్ఐవి ఎయిడ్స్ దిశ సమావేశం 35 మంది హెచ్ఐవి ప్రభావిత పిల్లలతో గురువారం నిర్వహించారు. వారి అవసరాలపై సమీక్షించారు.ఈ సంద ర్భంగా జిల్లా అదనపు వైద్యారోగ్య శాఖ అధికారి సిహెచ్‌వి. భరతలక్ష్మి మాట్లా డుతూ హెచ్ఐవి ప్రభావిత పిల్లలు ఆరోగ్యపరమైన, శారీరక, మానసిక, సామాజిక సమస్యలతో బాధపడు తుంటారన్నారు. పిల్లలకు తరచుగా ఇన్ఫెక్షన్లు రావడం సరైన పోషణ, మందుల అందుబాటు, నియమిత వైద్య సంరక్షణ అత్యంత అవసరమన్నారు. సక్రమం గా మందులు వాడుతూ చదువుకోవాలని మాన సికంగా మంచి అలవాట్లు కలిగి ఉండాలని సూచించారు ఆర్థిక సమస్యలను మా దృష్టికి తేవాలని తెలి పారు హెచ్ఐవి బాధిత పిల్లల పట్ల ఎటువంటి వివక్షత చూపరాదని, మహిళా శిశు సంక్షేమ శాఖ వారి మిషన్ వాత్సల్య పథకం కింద చదువుకుంటూ హెచ్ఐవి పిల్లలకు నెలకు రూ.4000 సహా యం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. సూపరిం టెండెంట్ డాక్టర్ శంకర్రావు మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ సుమలత, ఆర్‌బిఎస్‌కె కోఆర్డినేటర్ అమలాపురం, వై.సుబ్బారావు ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, డి.దుర్గా ప్రకాష్, డిఐఇఒ అమలాపురం, కోస్టల్ నెట్వర్క్ ప్రెసిడెంట్ యు.రాణి, డాక్టర్ మురళి తదితరులు పాల్గొన్నారు..

రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి-కాకినాడ

రక్తదానం ప్రాణదానంతో సమానమని ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు అన్నారు. సంకురాత్రి ఫౌండేషన్ శ్రీకిరణ్ ఆప్తమాలజీ వ్యవస్థాపక దినోత్సవంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రక్తదానం చేసినట్టు ఆయన తెలిపారు. యువత ఆరోగ్యంగా ఉంటూ రక్త దాతలుగా ముందుకు రావాలన్నారు. ప్రమాదాల్లో, రోగులకు రక్తం దానం చేయడం చాలా ఆనందకరమని డాక్టర్ నాయుడు అన్నారు. రోగుల అవసరాలను బట్టి ఎప్పటికప్పుడు రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. రక్తదాతలను సంకురాత్రి ఫౌండేషన్ ఎమ్‌డి పద్మశ్రీ డాక్టర్ ఎస్ చంద్రశేఖర్, ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, డి.అశ్విని అభినందించారు.

నేడు ఉద్యోగుల పిజిఆర్ఎస్

ప్రజాశక్తి-కాకినాడ

ప్రభుత్వం సూచనల మేరకు శుక్రవారం ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లో ప్రభుత్వ ఉద్యోగుల పిజిఆర్ఎస్ సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు కలెక్టరేట్‌లోని వివేకానంద హాల్లో ఉద్యోగుల సమస్యలపై అర్జీలు స్వీకరిస్తామని తెలిపారు. అధికారులందరూ ఈ నెల 21 వ తారీకు 3.45 నిమిషాలకు కాకినాడ కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్‌కు హాజరు అవ్వాలని ఆయన సూచించారు.



గుమ్మిలేరులో పారిశుధ్యం పై అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఒ రాజు

గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎంపిడిఒ ఎ.రాజు అన్నారు. గుమ్మిలేరు, జొన్నాడలలో గురువారం ఆయన చెత్త సంపద కేంద్రం, గ్రామ చెరువులు, రోడ్ల పరిసరాలు పరిశీలించారు. అలాగే స్థానిక సిబ్బంది నుంచి పారిశుధ్య నిర్వహణపై వివరాలు సేకరించారు. గ్రామ శివారులలో క్షేత్రస్థాయిలో గడ్డి మందు పిచికారీ విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు సిహెచ్.సుభాష్, కె.రాకేష్ కుమార్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న ఎంపిడిఒ సిహెచ్.సుబ్రహ్మణ్యం

వెదిరేశ్వరంలో శానిటేషన్ పనుల పరిశీలన

ప్రజాశక్తి - రావులపాలెం

మండలం లోని వెదిరేశ్వరంలో శానిటేషన్ పనులను ఎంపిడిఒ సిహెచ్.సుబ్రహ్మణ్యం పరిశీలించారు. గురువారం ఎంపిడిఒ ఆకస్మికంగా గ్రామంలో పర్యటించి అక్కడ శానిటేషన్ పనులు పరిశీలించి గ్రామ కార్యదర్శికి పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన ప్రభుత్వాల ఆదేశాల మేరకు క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కాన్సెప్ట్‌లో భాగంగా షెడ్ వద్ద రోడ్ పక్కన ఉన్న చెత్తను తొలగించవలసినదిగా గ్రామ పంచాయతీ కార్యదర్శి డి.రాజుకి ఎంపిడిఒ ఆదేశించారు. అనంతరం గ్రామంలోని 140,057 నెంబర్ల గల అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన విజిట్ చేశారు. కౌసలం సర్వే పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పారిశుధ్యం, పరిశుభ్రతపై దృష్టి సారించి గ్రామాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రతగా ఉంచాలని ఆయా గ్రామాల కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి శ్రేణులు

పేరూరులో వైసిపి రచ్చబండ

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను, అలాగే 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ వైసిపి కోటి సంతకాల ప్రజా ఉద్యమం రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. గురువారం అమలాపురం మండలం పేరూరు గ్రామపంచాయితీ పరిధిలో అమలాపురం నియోజకవర్గ కో ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయెల్, మాజీ ఎంపీ చింతా అనురాధ, వైసిపి రాష్ట్ర కార్యదర్శి ముమ్మిడివరం, మండపేట పరిశీలకులు చెల్లుబోయిన శ్రీను, మండల వైసిపి అధ్యక్షులు గుత్తుల చిరంజీవి, ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి బాబు, పేరూరు సర్పంచ్ అరుణ డేవిడ్, పేరూరు గ్రామ కమిటీ అధ్యక్షులు సుబ్బురామ్, జడ్‌పిటిసి సభ్యులు పందిరి శ్రీహరి, కొనుకు గౌతమి, అధికార ప్రతినిధి సోదా గణపతి, గుమ్మల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట గ్రామంలో కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - కొత్తపేట

కొత్తపేట గ్రామంలో గురువారం వైసిపి జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భవితలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

వికలాంగుల సంక్షేమం కోసం మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపిడిఒ ఎ.రాజు అన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని భవిత కేంద్రాన్ని ఎంఇఒ బి.అప్పాజీతో కలిసి ఆయన పరిశీలించారు. విద్యార్థుల భోజన వసతులు, ప్రత్యేక అవసరాలు తీర్చుకోవడానికి అవసరమైన మరుగుదొడ్లు, స్కూల్లో ఫ్లోరింగ్ పై క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. వీటి మరమ్మతుల నిమిత్తం మండల పరిషత్తు నిధులు రూ.1లక్ష మంజూరైనట్లు తెలిపారు. స్థానిక జనార్ధన స్వామి ఆలయం వద్ద అసంపూర్తిగా ఉన్న డ్రెయినేజీకు మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ గుమస్తా కృష్ణ, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ధర్మాజీ, తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ ప్లాంట్ పై సిఎం వ్యాఖ్యలు అనుచితం

ప్రజాశక్తి - సఖినేటిపల్లి:

సిఎం చంద్రబాబు వైజాగ్ స్టీల్ ప్లాంట్ పట్ల చేసిన వాఖ్యలు అనుచితమని బహుజన సమాజ్ పార్టీ రాజోలు నియోజకవర్గ అధ్యక్షులు నల్లి ప్రసాద్ రావు అన్నారు. గురువారం సఖినేటిపల్లిలో అయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు స్టీల్ ప్లాంట్ చరిత్ర, దాని ఆవశ్యకతను గూర్చి తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. ప్లాంటును ప్రయివేటీకరణ చేయడం లేదని కేంద్రంచే ప్రకటన విడుదల చేయించి, తక్షణమే సెయిల్‌లో విలీనానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ప్రసాద్‌రావు డిమాండ్ చేశారు.

బాణసంచా తయారీదారులు మార్గదర్శకాలు పాటించాలి

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలోని 19 బాణసంచా తయారీ యాజ మాన్యాలు ప్రభుత్వ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తేనే మరలా వాటిని పునరుద్ధరించేందుకు ఆస్కారం ఉందని జిల్లా రెవెన్యూ అధికారి కె. మాధవి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు బాణసంచా తయారీ దారులతో సమావేశం నిర్వహించారురు. కార్యక్ర మంలో రామచం ద్రపురం ఆర్‌డిఒ డి.అఖిల, అగ్నిమాపక స్పందన అధికారి పార్థసారథి, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ టి.నాగలక్ష్మి తదితరు లు పాల్గొన్నారు.

మాజీ మంత్రి వియ్యంకుడు మృతి

ప్రజాశక్తి - ఆలమూరు

పినపళ్లకు చెందిన మాజీ మంత్రి సంగిత వెంకటరెడ్డి వియ్యంకుడు దొడ్డా పుల్లయ్య(90) గురువారం వృద్ధాప్యంతో మృతి చెందారు. సంధిపూడికి చెందిన పుల్లయ్య ఏకైక కుమారుడు, టిడిపి సీనియర్ నాయకుడు దొడ్డా సుబ్బారావుకు సంగిత రెండవ కుమార్తె సావిత్రితో వివాహం జరిగింది. రైతుగా పుల్లయ్య ఈ ప్రాంతంలో మంచి గుర్తింపు ఉంది. ఈయనకు కుమారుడు సుబ్బారావుతో పాటు నలుగురు కుమార్తెలు ఉన్నారు. పుల్లయ్య మృతికి కొత్తపేట ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాసరావు తదితరులు సంతాపం తెలిపారు.

అమలాపురం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం మున్సిపాలిటీలో డ్రెయినేజీలు, రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని మున్సిపల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణను అమలాపురం ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు కోరారు. విజయవాడ మంత్రి క్యాంప్ కార్యాలయంలో గురువారం ఆయన కలిసి అమలాపురం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను పరిశీలించేందుకు రావాలని మంత్రి నారాయణను ఎంఎల్‌ఎ ఆనందరావు ఆహ్వానించారు. డిసెంబర్ నెలలో తప్పనిసరిగా అమలాపురం వస్తానని నారాయణ హామీ ఇచ్చారు. అమలాపురం పట్టణంలో నిర్మించిన ఈదరపల్లి వంతెనకు అప్రోచ్ రోడ్డు పనులు కుడా ప్రారంభమవుతాయని జనవరి ఒకటో తేదీన రోడ్డు ప్రారంభిస్తామని మంత్రికి వివరించారు. అమలాపురం పట్టణ అభివృద్ధిలో సహకారం కావాలంటూ ఎమ్మెల్యే ఆనందరావు మంత్రిని కోరారు.

నూకాంబిక ఆలయ అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చింతలూరు నూకాంబిక అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో కార్యనిర్వహణాధికారి ఉండవల్లి వీర్రాజు చౌదరి, గ్రామ పెద్దలు, గ్రామస్తుల ఆధ్వర్యంలో గురువారం ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టారు. ఆలయ ముఖమండపం, ఆలయ ప్రాకారాలు, గాలిగోపురాల నిర్మాణానికి ప్రణాళికలు రచించి, ఆచరిస్తూ ఆలయ రూపరేఖలలో మార్పులు చేస్తూ నిర్మాణాలు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి సహకారాన్ని అందిస్తున్న దాతలకు అభినందనలు తెలియజేశారు. రాబోయే రోజులలో యాత్రికులకు అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో తీసుకుని వస్తున్నట్లు ఇఓ వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గన్ని వెంకట్రావు, వైట్ల శేషుబాబు, పెద్దింటి కాశి, వైట్ల గంగరాజు, దొమ్మేటి రామకృష్ణ, దాసరి శ్రీను, చనుమోలు గణేష్, పెద్దింటి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

భీమేశ్వరస్వామిని దర్శించుకున్న ఏలూరు రేంజ్ ఐజి

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామం భీమేశ్వర స్వామి ఆలయాన్ని ఏలూరు రేంజ్ ఐజి జివిజి.అశోక్ కుమార్ గురువారం సందర్శించారు.భీమేశ్వర స్వామి శివలింగాన్ని శ్రీ మాణిక్యాంబ అమ్మవారిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ సహాయ కమిషనర్, ఇఒ అల్లు వెంకట దుర్గా భవాని వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు అనంతరం ఆయన.వేద పండితుల ఆశీర్వచనం అందుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట రామచంద్రపురం డిఎస్‌పి రఘువీర్, సిఐ వెంకటనారాయణ, ఎస్ఐలు నాగేశ్వరరావు, లక్ష్మణ్, జానీ బాషా తదితరులు ఉన్నారు.



భీమనపల్లిలో రైతులకు పశువుల దాణా అందజేస్తున్న దేశంశెట్టి లక్ష్మీనారాయణ

దాణాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ప్రభుత్వం సహకార సొసైటీల ద్వారా రైతులకు అందిస్తున్న పశువుల దాణా ను సద్వినియోగం చేసుకుని అధిక పాల దిగుబడులు పొందాలని మాజీ జెడ్‌పిటిసి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఆక్వా కల్చర్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ దేశంశెట్టి లక్ష్మీనారాయణ కోరారు. భీమనపల్లి సహకార సొసైటీ వద్ద గురువారం సొసైటీ అధ్యక్షులు ఆకేటి పెద్ద అధ్యక్షతన రైతు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పశువుల దాణా ను అందజేశారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారులు డాక్టర్ నిరోషా, డాక్టర్ రమేష్, బి.శ్రీను, శ్రీహరి, నాగచందన, వెంకటరత్నం, సొసైటీ సిఇఒ, పి.దుర్గాప్రసాద్, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలపై అవాస్తవాలు ప్రచారం

ప్రజాశక్తి - కొత్తపేట

పిపిపి పద్ధతిలో వైద్య కళాశాలలను సత్వరమే అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే, పేదలకు సీట్లు తగ్గుతాయంటూ వైసిపి నేతలు గ్రామాలలో అవాస్తవాలతో కూడిన ప్రచారం చేస్తున్నారు. టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పునర్నిర్మాణం. దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. లక్షల ఉద్యోగాలు వస్తే ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలోఆంధ్ర రాష్ట్ర అభ్యుదయానికి సరికొత్త బాటలు పడుతున్నాయి. యువత..ఆశలను, కలలను నిజం చేస్తూ ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుంటే వైసిపి విమర్శలు పాల్పడుతోందన్నారు.

ఐక్యతను దెబ్బ తీసేందుకే వర్గీకరణ

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఎస్‌సి వర్గీకరణ పేరుతోఉపకులాల మధ్య ఐక్యతను దెబ్బ తీసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు ఆర్ ఎస్ రత్నాకర్ ఆరోపించారు. నగర పంచాయతీ పరిధిలోనిఅంబేద్కర్ కన్వెన్షన్ హాలు నందు గురువారం విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణ చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్ర అని, వర్గీకరణ వల్ల వంద మందిలో కేవలం నలుగురికి మాత్రమే మేలు జరుగుతుందన్నారు. వర్గీకరణ ను రద్దు చేసే వరకు మాల మహానాడు పోరాటం చేస్తుందని, కేంద్ర రాష్ట్రాలకు తగిన బుద్ధిచెబుతామన్నారు. సమావేశంలో కొంకి వెంకట్రావ్, చీకురుమిల్లి కిరణ్ కుమార్, గుర్రాల రాంబాబు, పోతుల సుందర రావు, తోట దుర్గ ప్రసాద్, నెల్లి సూరిబాబు, సత్యనారాయణ, మాలమహానాడు నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

వసతి గృహాలకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక కలెక్టరేట్ నందు ఇటీవల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు మానవ సేవా దృక్పథంతో అందించిన 1000 బకెట్లు, 1000 దుప్పట్లను 33 సాంఘిక సంక్షేమ, 21 బిసి సంక్షేమ, రెసిడెన్షియల్ పాఠశాలలకు గురువారం జెసి టి.నిశాంతి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిని పి జ్యోతిలక్ష్మి దేవి, వసతి గృహ సంక్షేమ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొ న్నారు.

243 మందికి కళ్ల జోళ్ల పంపిణీ

ప్రజాశక్తి -కరప

తదేకం ఫౌండేషన్ సమకూర్చిన కళ్లజోళ్లను కాకినాడ రూరల్ ఎంఎల్‌ఎ పంతం నానాజీ గురువారం అందజేశారు. ఇటీవల జనసేన పార్టీ ఆధ్వర్యంలో 5వ కార్తిక వన సమారాధనలో తదేకం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంజు కంటి ఆసుపత్రి ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 520 మందికి కంటి పరీక్షలు నిర్వహి ంచగా, వారిలో 243 మందికి కళ్లజోడులు అవసరమని గుర్తించారు. వారికి ఎంఎల్‌ఎ నానాజీ కళ్లజోళ్లు పంపిణీ చేశారు.

వ్యవసాయంపై రైతులకు మెలకువలు

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

వ్యవసాయంపై రైతుల కు మెలుకులు నేర్చుకునేందుకు 14 వారాలు శిక్షణ ఇచ్చినట్టు ఎఒ జోగిరాజు తెలిపారు. గురువారం గోర్స గ్రామంలో పొలంబడి క్షేత్ర దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా రైతులకు మంచి వ్యవసాయ మెలుకువలు, సమగ్ర సంరక్షణలో చీడ పీడలను నియంత్రించే పద్ధతులు, మంచి విత్తన ఉత్పత్తి సేకరణ వంటి సూచనలను 14 వారాలపాటు నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్.విజయకుమార్, వ్యవసాయ సహాయ సంచాలకులు పి.స్వాతి, పి.భాస్కర్ పాల్గొన్నారు

నర్సిపూడిలో అన్నదానం

ప్రజాశక్తి - ఆలమూరు

నర్సిపూడిలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కోటి దీపోత్సవాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం భారీ అన్నదానం నిర్వహించారు. సర్పంచ్ కండిబోట్ల శ్రీను, ఉప సర్పంచ్ చల్లా వెంకట సుబ్రహ్మణ్యం తదితరులు ఈ కార్యక్ర మాన్ని ప్రారంభించారు. సుమారు 5 వేల మంది యాత్రికులు అన్నదానంలో పాల్గొన్నారు. కమిటీ వారికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు మేడిశెట్టి సుబ్బారావు, సభ్యులు గుత్తుల రామకృష్ణ, కండిబోట్ల సత్యనారాయణ, కండిబోట్ల వెంకటరమణ పాల్గొన్నారు.